క్లుప్తంగా

పశువులకు టీకాలు



టీకాలు వేస్తున్న డాక్టర్లు

బండిఆత్మకూరు: మండల పరిధిలోని పార్నపల్లి గ్రామంలో వెటర్నరీ డాక్టర్ జ్యోత్స్నదేవి ఆధ్వర్యంలో శనివారం ఆవులకు లంపీ స్కిన్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు టీకాలు వేయించి కాపాడుకోవాలని రైతులకు సూచించారు.

కొత్తపల్లి: ఎదురుపాడు గ్రామంలో పశువులకు పశువైద్యాధికారి కె అశోక్‌కుమార్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు.

పంట నమోదుతోనే రాయితీలు



పంట నమోదును పరిశీలిస్తున్న ఏఓ

బండి ఆత్మకూరు: సాగు చేసిన పంటలు నమోదు చేయించుకుంటే ప్రభుత్వం నుంచి అందాల్సిన రాయితీలు అందుతాయని లేకపోతే నష్టపోతారని మండల వ్యవసాయ అధికారి ఆర్.పవన్ కుమార్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని బోధనం గ్రామ పరిధిలో వ్యవసాయ సిబ్బంది చేపట్టిన పంట నమోదు కార్యక్రమాన్ని శనివారం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రామకృష్ణ, అంజలి పాల్గొన్నారు.

విద్యార్థి బస్సు సర్వీసులు పెంచాలి



ఆర్టీసీ సీఐ కోటయ్యనాయక్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఆత్మకూరు: విద్యార్థి బస్సు సర్వీసులను పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు దినేష్‌కుమార్, సాయి, జగదీష్, వేణు, మనోజ్ శనివారం ఏపీఎస్ ఆర్టీసీ డిపో సీఐ కోటయ్యనాయక్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. మారుమూల గ్రామాల నుంచి వందల సంఖ్యలో పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలకు విద్యార్థులు తరలివస్తున్నారని, సరైన సమయంలో బస్సులు లేకపోవడంతో తరగతులు కోల్పోతున్నారని వివరించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎర్రమఠం వైద్యాధికారి జబ్బీర్ చెంచులకు సూచించారు. శనివారం జానాల గూడెం, బలపాలతిప్ప చెంచు గూడెంలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేపసి, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఓ రాఘవేంద్ర, ఎంఎల్‌హెచ్‌పీ రాజేష్, ఏఎన్‌ఎం శాంతమ్మ పాల్గొన్నారు.

శ్రీశైల దేవస్థానానికి రూ.లక్ష విరాళం



దాతని సత్కరిస్తున్న పర్యవేక్షకులు

శ్రీశైలం టెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికికు శనివారం పులివెందులకు చెందిన ఎం.సాయినాథ్ రెడ్డి రూ.1,00,116 విరాళాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేశారు. దాతకు రసీదు, లడ్డూ ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి సత్కరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



నత్య ప్రదర్శనలో కళాకారులు

శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆలయ దక్షిణ మాడ వీధులలో నిత్య కళా వేదికపై మేడ్చల్‌కు చెందిన నృత్యకళాశాల భవనాలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి డాన్స్ వారి సంప్రదాయ నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. గణపతి స్తుతి, శివతాండవం, నమ్మశివయతే, శ్రీశైల గిరి వాస తదితర గీతాలకు, అష్టకాలకు యాదగిరి చార్య దేవర్ష, రుక్మిణి, శరణ్య, సుదీక్ష తదితరులు నృత్య ప్రదర్శన చేశారు.

బీసీలకు రుణాలు అందని ద్రాక్షేనా?

- ఇంటర్వ్యూలు జరిపి నెలలు గడుస్తున్నా రుణాల మంజూరు లేదు
- ఆశాహవహుల్లో ఆందోళన

ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా బీసీలకు కార్పొరేషన్ ద్వారా రుణాలను ఇచ్చి ఆర్థికంగా బీసీ ఎదుగుదలకు తోడ్పాటునిస్తామని కూటమి నాయకులు హామీలు గుప్పించారు. అందులో భాగంగా అధికారం చేపట్టిన తర్వాత హడావిడిగా కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు ధరఖాస్తులను ఆహ్వానించి ఇంటర్వ్యూలు కూడా నిర్వహించారు. ఆ తర్వాత రేపు..మాపు అంటూ నెలలు గడుస్తున్నా రుణాల జాడ లేదు. ఇంతకు ఈ ప్రభుత్వానికి రుణాలు ఇచ్చే ఉద్దేశం ఉందా లేదా అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు.

కొత్తపల్లి: మండలంలో సుమారు 35 వేల జనాభా ఉంది. అందులో 15 వేల బీసీలు ఉన్నారు. ఎన్నికల ముందు కూటమి నేతలు రుణాల మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుని అధికారం చేపట్టిన తర్వాత చుక్కలు చూపిస్తున్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరుకు కూటమి ప్రభుత్వం తూతూమంత్రంగా చర్యలు తీసుకుంది. నోటిఫికేషన్ విడుదల చేయడంతో మండల వ్యాప్తంగా 726 మంది బీసీలు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఫిబ్రవరిలో నిర్వహిచిన ఇంటర్వ్యూలకు 488 మంది హాజరయ్యారు. అందులో రూ.2లక్షల లోపు రుణాల కోసం 35 మంది, రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల రుణాలకు 332, రూ.3 లక్షల నుంచి రూ.4.50 లక్షలకు 358 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న వారున్నారు. వ్యాపారం, వ్యవసాయం, పరిశ్రమలు, బర్రెల పెంపకం, కిరాణం తదితర పాటు 55 యూనిట్ల ద్వారా జీవనోపాధి మెరుగుపరుచుకోవచ్చని నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొంది. అయితే ఇంటర్వ్యూలు జరిపి 5 నెలలు గడుస్తున్నా నేటికీ రుణాలు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

కూటమి నాయకులు అడ్డుపడుతున్నారా?

రుణాల మంజూరుకు కూటమి నాయకులు అడ్డుపడుతున్నారనే ఆరోపణలున్నాయి. రుణాలను కూటమి నాయకులు పంచుకోవడం, వారికి అనుకూలమైన వారికి ఇప్పించుకోవడంలో అధికారులపై ఒత్తిడి తెస్తుండటంతోనే కాలయాపన అవుతున్నట్లు సమాచారం. ఇంటర్వ్యూలు జరిపిన అధికారులు అర్హుల జాబితాను కూడా ప్రకటించకపోవడంతో ఈ అనుమానాలకు బలం చేకూరుతోందని పలువురు పేర్కొంటున్నారు. రాజకీయాలను పక్కన పెట్టి అర్హులైన లబ్ధిదారులకు రుణాలిచ్చి పుణ్యం కట్టుకోవాలని లబ్ధిదారులను అధికారులను వేడుకుంటున్నారు.



ఫిబ్రవరిలో బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం(ఫైల్)

ఎదురుచూస్తున్నా



కిరాణ దుకాణం పెట్టుకుందామని రూ.2 లక్షల రుణం కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఐదు నెలల కింద ఇంటర్వ్యూలు జరిపారు. అప్పటి నుంచి ఎదురుచూస్తున్నా. ఎలాంటి సమాచారం లేదు. అసలు ఈ ప్రభుత్వానికి రుణం ఇచ్చే ఉద్దేశం ఉందో లేదో అర్థం కావడం లేదు.

– కె.శివుడు, ముసలిమడుగు లబ్ధిదారుడు

ఉత్తర్వులు రాలేదు

బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు పూర్తి చేశాం. అయినా ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఉత్తర్వులు అందలేదు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే రుణాల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తాం. అర్హులైన లబ్ధిదారులకు రుణం అందేలా చూస్తాం.

– దాసరి మేరి, మండల అభివృద్ధి అధికారిణి

వైఎస్సార్‌సీపీ హయాంలోనే రైతులకు మేలు

- వైఎస్సార్‌సీపీ నందికొట్కూరు ఇన్‌చార్జ్ డాక్టర్ ధారా సుధీర్



బానకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్ద రైతులు, మత్స్యకారులతో దారా సుధీర్

పాములపాడు/జూపాడుబంగ్లా: వైఎస్సార్‌సీపీ హయాంలోనే రైతాంగానికి మేలు జరిగిందని ఆ పార్టీ నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దారా సుధీర్ అన్నారు. శనివారం బానకచెర్ల క్రాస్ రెగ్యులేటరు, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌లను సందర్శించారు. ప్రాజెక్టుల వివరాలను వైఎస్సార్ సీపీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి విస్మరించిందన్నారు.

నేడు బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ

బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం పాములపాడు మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు ధారా సుధీర్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలన్నారు. ఆయన వెంట బానుముక్కల మాజీ సర్పంచు బాలునాయక్, నాయకులు ఉశేన్ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి

- జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

బండి ఆత్మకూరు: పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం బండిఆత్మకూరులో నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహిమాన్, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ రామకృష్ణ వేణి పాల్గొన్నారు.

- **ఆత్మకూరు:** పరిసరాల పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, కోఆప్షన్ సభ్యులు రషీద్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది పట్టణ వాసులకు శనివారం అవగాహన కల్పించారు.
- **శ్రీశైలం టెంపుల్:** స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీఐ జి.ప్రసాదరావు పాల్గొన్నారు.
- **పగిడ్యాల:** మండలంలో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, సెరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ నాగేష్, ఎంపీడీఓ సుమిత్రమ్మ, తహసీల్దార్ శివరాముడు తదితరులు పాల్గొన్నారు.
- **వెలుగోడు:** స్వచ్ఛాంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మేజర్ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ వేల్పుల జయపాల్ ఆధ్వర్యంలో సన్మానించారు.
- **పాములపాడు:** మండల కేంద్రంలో ప్లాస్టిక్ వినియోగం నిషేధం, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే నష్టాల గురించి మండల ప్రత్యేక అధికారి రాజు అవగాహ న కల్పించారు. ఎంపీడీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.
- **నందికొట్కూరు:** స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను మున్సిపల్ కమిషనర్ బేబి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ నాసీర్, మేనేజర్ లత పాల్గొన్నారు.



స్వచ్ఛంధ్ర ర్యాలీలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్

వైన్ షాపు నిర్వాహకులపై ఆగ్రహం

మహానంది: ఎం.తిమ్మాపురంలోని ఎంపీడీఓ కార్యాలయం పక్కనే ఉన్న పంట కాలువలో చెత్తాచెదారం పేరుకుపోవడం, వైన్‌షాపు వారు ప్లాస్టిక్ గ్లాసులు, వాటర్‌పాకెట్లు వేయడంపై డీఏఓ, మండల ప్రత్యేకాధికారి, వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆయన మండల అధికారులతో కలిసి తిమ్మాపురంలో పర్యటించి పారిశుధ్య పనులపై పలు సూచనలు చేశారు. అలాగే అవసరమైన మేరకే యూరియా తీసుకెళ్లాలని రైతులకు సూచించారు.

మోడల్ స్కూల్ తనిఖీ

బండి ఆత్మకూరు: మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌ను శనివారం ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు సి.కాశన్న, డి.రవికాంత్ బాబు తనిఖీ చేశారు. వారి వెంట కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ రఫీ ఉన్నారు.

ఎరువులు పంపిణీ

పాములపాడు: మండలంలోని మద్దూరు ప్రాథమిక సహకార సంఘంలో శనివారం రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ వాడాల, మిట్టకందాల, మద్దూరు, ఇస్కాల, పాములపాడు, బానకచెర్ల, చెలిమిల్ల గ్రామాలకు 298.49 మెట్రిక్ టన్నుల యూరియా, 42 మెట్రిక్ టన్నుల డీఏపీ, 12 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు మంజూరయ్యాయన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

మహానంది: ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని సీఐ శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు. ఎస్‌ఐ రామ్మోహన్ రెడ్డితో కలిసి శనివారం ఆయన సీతారామపురంలో పర్యటించారు. గ్రామస్తులతో సమావేశమై సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వల్ల కలిగే నష్టాలుపై అవగాహన కల్పించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

సమయపాలన పాటించకపోతే చర్యలు

మహానంది: సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించి డాక్టర్ వెంకటరెడ్డి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మాతాశిశు సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ

అహిర్ రెజిమెంట్‌ను పునరుద్ధరించాలి



ఆత్మకూరులో సాగుతున్న కలశ యాత్ర

ఆత్మకూరు/వెలుగోడు: భారతదేశ సైన్యంలో యాదవులు సేవలందించేందుకు అహిర్(యాదవ) రెజిమెంట్‌ను పునరుద్ధరించాలని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు డిమాండ్ చేశారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన కలశ యాత్ర శనివారం వెలుగోడు, ఆత్మకూరు పట్టణాల్లో కొనసాగింది. ఆయా చోట్ల యాదవులు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ బైకు ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ భారత్–చైనా యుద్ధ సమయంలో దాదాపు 114 మంది యాదవ సైనికులు 5 వేల మంది చైనా సైనికులతో తలపడి 1,310 మందిని హతమార్చారన్నారు. యాదవ సైనికుల ధైర్య సాహసాలను ప్రభుత్వం గుర్తించి అప్పట్లో అహిర్ రెజిమెంట్‌ను ఏర్పాటు చేసిందన్నారు. తదనంతరం కాలంలో కేంద్ర ప్రభుత్వం దానిని రద్దు చేసిందన్నారు. రెజిమెంట్‌ను పునఃరుద్ధరించాలని కోరుతూ కలశ యాత్ర చేపట్టినట్లు వారు తెలిపారు. రాష్ట్ర నాయకులు శేషఫణియాదవ్, చింతల మోహన్ రావు యాదవ్, రఘురాముడు యాదవ్, శివరామ్‌యాదవ్, జిల్లా నాయకులు శివ కృష్ణ యాదవ్, తిరుపతయ్యయాదవ్, ఉమాదేవి, బాలస్వామియాదవ్, రమణయాదవ్, రవిశంకర్‌యాదవ్, గొల్ల ప్రసాద్‌యాదవ్, రమేష్‌యాదవ్, శ్రీనివాసయాదవ్, తిరుమలేష్‌యాదవ్, సామన్నయాదవ్, రామచంద్రుడు యాదవ్, లక్ష్మన్న యాదవ్ పాల్గొన్నారు.

చెంచులకు సాగు భూమి పట్టాలు అందించాలి



ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఆత్మకూరు: పెచ్చెరువు చెంచుగూడెం చెంచులకు సాగుభూమి పట్టాలు, ఇంటి స్థలం పట్టాలు మంజూరు చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ లింగాల నాగరాజు డిమాండ్ చేశారు. చెంచులతో కలిసి వినతి శనివారం ఆర్డీఓ నాగజ్యోతికి వినతి పత్రం అందించారు. పెచ్చెరువు గూడెంలో 2006 కంటే ముందు 60 చెంచు కుటుంబాలకు ఒక్కొక్కరికి మూడు ఎకరాల చొప్పున 180 ఎకరాల భూమి ఉండేదని, వారి భూములకు యాజమాన్యం హక్కు కల్పించకుండా ఐటీడీపీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వివరించారు. ఇప్పటికైనా పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన ఆర్డీఓను కోరారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వేల్పుల విజయ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ప్రసాద్, సుబ్బన్న, నాగరాజు, పెచ్చెరువు చెంచులు నాగరాజు, పులిచెర్ల నాగరాజు, పులిచెర్ల రాముడు, చంద్రకళ, మూయమ్మ, అంకమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.

25న చలో విజయవాడ

నందికొట్కూరు: విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 25న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టినట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు నవీన్‌కుమార్, జిల్లా కార్యదర్శి మద్రిస్వామి తెలిపారు. శనివారం విజ్ఞాన్ కళాశాలలో కార్యక్రమం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ పోస్టులను, సంక్షేమ హాస్టళ్లలోని వార్డెన్లు, కుక్, కమాటీ, వాచ్‌మెన్ల పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు జబివుల్లా, అరవింద్, అబ్రార్, గంగాధర్, మహేంద్ర, సంతోష్, మస్తాన్, రాజు, ఖాజా పాల్గొన్నారు.

నాణ్యత డొల్ల!

కూటమి ప్రభుత్వం విద్యార్థులకు పంపిణీ చేసిన బ్యాగుల నాణ్యతలో డొల్లతనం బయటపడుతోంది. పట్టుమని పది రోజులు కూడా కాకముందే బ్యాగులు పుస్తకాల బరువుకు చిరిగిపోతున్నాయి. ఇదో ఈ ఫొటోలోని విద్యార్థి పెద్దరంగయ్య సున్నిపెంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. శనివారం వీపున పుస్తకాల బ్యాగుతో వెళ్తుండగా సైజ్ ఊడిపోయి సైకిల్ మొరాయించింది. దాన్ని సరిచేసుకునేందుకు యత్నిస్తుండగా బ్యాగులో నుంచి మరోవైపు పుస్తకాలు పడిపోతూ ఉండగా తంటాలు

– శ్రీశైలం ప్రాజెక్ట్



ప్రజలను మోసం చేయడమే బాబు నైజం

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దార సుధీర్

కొత్తపల్లి: ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దార సుధీర్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాపీ కొట్టి పేర్లు మార్చినా వాటిని అమలు చేయకుండా ప్రజలను మరోసారి మోసం చేశారన్నారు. ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త కూటమి ప్రభుత్వ మోసాలను ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ మేనిఫెస్టోను క్యూఆర్‌కోడ్‌స్కాన్ చేయించి ప్రజలకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. తొలిఅడుగు పేరుతో గ్రామాల్లోకి వస్తున్న కూటమి నేతలను ప్రజలతో కలిసి సమస్యలపై నిలదీయాలన్నారు. అనంతరం క్యూఆర్ కోడ్ కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమల సుధాకర్ రెడ్డి, కో–ఆప్టెడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, ఎంపీటీసీ బాలరాజు, సర్పంచు బాల ఎల్లయ్య, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, యూత్ విభాగం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, క్రిస్టియన్, మైనార్టీ మండల అధ్యక్షుడు పరశురాముడు, మునిరంగ, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్‌బాషా, మాజీ నాగంపల్లి సొసైటీ చైర్మన్ రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్యూఆర్‌కోడ్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

చోరీకి యత్నం

జూపాడుబంగ్లా: మండల కేంద్రంలోని భైరెడ్డినగర్ కాలనీకి చెందిన పింజరి శాలు ఇంట్లో శుక్రవారం గుర్తు తెలియని దుండగుడు చోరీకి యత్నించాడు. శాలు భార్య బయటి నుంచి ఇంట్లోకి వెళ్లేలోగా వెనుక ద్వారం గుండా పారిపోయినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా గత పదిరోజుల నుంచి వరుసగా చోరీలు జరుగుతుండటంతో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. పోలీసులు నిఘా ఉంచి దొంగలను ఆటకట్టించాలని కోరుతున్నారు.

నిరుపయోగంగా ప్రింటింగ్ మిషన్



పనిచేయని ప్రింటింగ్ మిషన్

పగిడ్యాల: స్థానిక కెనరా బ్యాంక్‌లోని పాస్‌బుక్ ప్రింటింగ్ మిషన్ కొద్ది రోజులుగా పనిచేయకుండా నిరుపయోగంగా ఉంది. ప్రతి రోజు బ్యాంక్‌లో లావాదేవీలు కొనసాగించేందుకు సంకిరేణిపల్లె, బీరవోలు, కొత్త పాలమర్రి, ఆంజనేయనగర్, పగిడ్యాల తదితర గ్రామాల నుంచి రైతులు, సామాన్య ప్రజలు, పొదుపు మహిళలు లావాదేవీల నిమిత్తం బ్యాంక్‌కు వస్తున్నారు. తమ బ్యాంక్ నిల్వలను చెక్ చేసుకోవడానికి ప్రింటింగ్ యంత్రం పని చేయకపోవడంతో నిరాశకు గురవుతున్నారు.

మాట తప్పిన కూటమి నాయకులను నిలదీయాలి

నందికొట్కూరు: మాట తప్పిన కూటమి నాయకులను నిలదీయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దార సుధీర్ కార్యకర్తలకు సూచించారు. శనివారం మిడుతూరులోని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లోకేష్‌రెడ్డి స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమంలో సుధీర్ మాట్లాడారు. చంద్రబాబు నాయుడు సొంత మామ ఎన్టీఆర్‌నే వెన్నుపోటు పొడిచి చరిత్రలో నిలిచారన్నారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా ఒక్క సంక్షే మ పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. హత్యలు, దౌర్జన్యాలు, ఆత్మహత్య లు, అత్యాచారాలతో రాష్ట్రం అట్టుడికి పోతోందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఏడాదికే లక్షాడెబ్బైఆరు వేల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నా.. ఎక్కడ ఖర్చు చేశారో తెలియడం లేదన్నారు. కూటమి ప్రభుత్వ మోసాలపై ఇంటింటికి వెళ్లి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయించి ప్రజలకు వివరించాలన్నారు.జెడ్పీటీసీ సభ్యుడు యుగంధర్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శివరామకృష్ణారెడ్డి, నాయకులు శివనాగిరెడ్డి, శంకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ నబిరసూల్, మల్లేశ్వరరెడ్డి, రాముడు, హరిసర్వోత్తమరెడ్డి, సర్పంచులు నాగస్వామిరెడ్డి, వెంకటేశ్వర్లు, అన్వర్‌బాషా పాల్గొన్నారు.



మిడుతూరులో ఇంటింటికి వెళ్ల బాబు మోసాలను వివరిస్తున్న దారా సుధీర్, నాయకులు

ఇంటింటికీ చంద్రబాబు మోసాలు

జూపాడుబంగ్లా: చంద్రబాబు మోసాలను ఇంటింటికి వెళ్లి చెప్పాలని వైఎస్సార్‌సీపీ నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దార సుదీర్ కార్యకర్తలకు సూచించారు. మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ నాయకుడు నరసింహ యాదవ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసా చేశారన్నారు. హామీలు అమలు చేయడం సాధ్యం కాకపోతే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించటమే తన నైజమని ఊదరగొట్టిన పవన్‌కళ్యాణ్.. హామీలను నెరవేర్చని ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయటం లేదన్నారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి బాబు మోసాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నాగార్జునరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోశిక తిరుమలేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పోచా జగదీశ్వరరెడ్డి, మండల కన్వీనర్ తోకల కృష్ణారెడ్డి, నాయకులు తరుణ్‌కుమార్ రెడ్డి, నరేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కోట్లగోపాల్‌రెడ్డి, వినయ్, నరసింహయాదవ్, నాగరత్నం, చిన్నమల్లయ్య, లక్ష్మన్నగౌడు, గోపాల్‌రెడ్డి, దినేష్, హరికృష్ణ, గంగాధర్‌గౌడు, సామేలు, యశ్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.